

వేలేరు : బండతండాలో చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ మాలోత్ సంపత్

## 'మహిళలకు బతుకమ్మ కానుకగా చీరెలు'

వేలేరు/ఎల్కతుర్తి, అక్టోబర్ 6 : సీఎం కేసీఆర్ బతుకమ్మ కానుకగా చీరెలను పంపిణీ చేస్తున్నారని, ఇది తెలంగాణ ఆడపడుచులకు గౌరవమని సర్పంచ్ మాలోత్ సంపత్ అన్నారు. శుక్రవారం మండలంలోని బండ తండా గ్రామంలో సర్పంచ్ మాలోత్ సంపత్ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా డారు. అలాగే మండలంలోని లోక్యాతండాలో సర్పంచ్ మురావత్ అను రాధ ఆధ్వర్యంలో చీరెల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచులు సమ్మయ్య, లలిత, పంచాయతీ సెక్రటరీలు రవీందర్, కుమార్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి మండలంలోని పెంచికల్‌పేటతోపాటు ఆయా గ్రామాల్లో చీరె లను స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పంపిణీ చేశా రు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మేకల స్వప్న, సర్పంచులు, ఎంపీటీ సీలు పాల్గొన్నారు. పెంచికల్‌పేటలో క్రీడామైదానాలకు ప్రభుత్వం అంది స్తున్న స్పోర్ట్స్ కిట్లను సర్పంచ్ సామల జమున అందించారు.



ఎల్కతుర్తి : పెంచికల్ పేటలో చీరెలు అందిస్తున్న సర్పంచ్ సామల జమున

## 10న నిట్ 65వ వ్యవస్థాపక దినోత్సవం..

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 6: వరంగల్ నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 65వ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఈనెల 10న నిర్వహిస్తున్నట్లు నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని గతంలో రీజినల్ ఇంజినీరింగ్ కాలేజీగా పిలిచేవారు. దీన్ని 1959లో స్థాపించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ ఇన్‌స్టిట్యూట్‌కు 1959, అక్టోబర్ 10న శంకుస్థాపన చేశారు. దేశం లోని 31వ నిట్‌లలో మొదటిది నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్. కాగా, ఈ నెల 10న నిర్వహించనున్న 65వ వ్యవస్థాపక దినో త్సవ కార్యక్రమానికి హైదరాబాద్‌లోని న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ కోమల్‌కపూర్ ముఖ్యఅతిథిగా హాజరుకా నున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, స్పేస్ డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ల వ్యూహాత్మక అనువర్తనాల కోసం వివిధ రకాల ట్యూబ్‌ల తయారీ, సరఫ రాలో డాక్టర్ కపూర్ కీలక పాత్ర పోషించారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

## పత్తి సాగుపై క్షేత్రస్థాయి ప్రదర్శన

ఎల్కతుర్తి, అక్టోబర్ 6 : మండలంలోని పెంచికల్‌పేట గ్రామంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ శంకర్‌నారాయణ, శంకర్‌గణేశ్, మనివన్నన్, జీ వీరన్నలతోపాటు ఎన్ వెంకటేశ్వర్‌రావులు పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచ నలు, సలహాలు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, ఏఈవో తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

### తల్లీబిడ్డ క్షేమం

వేలేరు, అక్టోబర్ 6 : పురిటినొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ లోనే సాధారణ ప్రసవం చేసి తల్లీబిడ్డను అంబులెన్స్ సిబ్బంది కాపాడారు. మండలంలోని మద్దెలగూడెం గ్రామానికి బీహార్ రాష్ట్రం నుంచి జీవనో పాధికి వచ్చారు. వీరిలో గర్భిణికి శుక్రవారం పురిటినొప్పులు వచ్చాయి. దీంతో 108కి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న సిబ్బంది ఆమెను అంబులెన్స్‌లో దవాఖానకు తరలిస్తుండగా పురిటినొప్పులు ఎక్కు వయ్యాయి. ఎమర్జెన్సీ టెక్నీషియన్ దినేష్, డాక్టర్ నవనీత్ సలహాలతో సాధారణ కాన్పు చేశారు. దీంతో తలీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం వారిని జీఎంహెచ్‌కి తరలించినట్లు తెలిపారు. సాధారణ కాన్పు నిర్వహించిన అంబులెన్స్ సిబ్బందికి ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు

- సిక్స్‌మెన్ కమిటీకి సర్క్యూలర్ కాపీని అందజేసిన మంత్రి కేటీఆర్
- మంత్రి కేటీఆర్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం, ఎమ్మెల్యే అరూరికి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 6 : గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రభుత్వం నుంచి వర్కింగ్ జర్నలిస్టులకు అందిం చాల్సిన ఇళ్ల స్థలాల కేటాయింపు సర్క్యూలర్ కాపీని సిక్స్ మెన్ కమిటీకి మంత్రి కేటీఆర్ శుక్రవారం అందజేశారు. హౌసింగ్ సొసైటీల్లో సభ్యత్వంలేని నగర పరిధిలోని అర్హ తగల వర్కింగ్ జర్నలిస్టులకు సొంతింటి స్థలం అందించేం దుకు గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ జర్నలిస్టుల యూనియన్ల నేతల భాగస్వామ్యంతో ఏర్పడ్డ సిక్స్‌మెన్ కమిటీ, చేస్తున్న పనిని మంత్రి అభినం దించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందిం చేందుకు దృఢసంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కేటీఆర్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వ ర్యంలో రెండు సొసైటీలలోలేని అర్హులైన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం హసన్‌పర్తి మండలం మడిపల్లిలో కేటాయిం చిన 13ఎకరాల స్థలానికి సంబంధించి సర్క్యూలర్ కాపీని సిక్స్‌మెన్ కమిటీ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లా రపు సదయ్య, సిక్స్‌మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్, కోక న్వీనర్ బొక్క దయాసాగర్, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్‌లు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం విన య్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, వర్ధన్న పేట ఎమ్మెల్యే అరూరి రమేశ్‌లను కొంతకాలంగా ఇళ్ల స్థలాలు అందించాల్సిందిగా సిక్స్‌మెన్ కమిటీ విజ్ఞప్తి చేయగా మంత్రి కేటీఆర్‌తో భూకేటాయింపు ఉత్తర్వులు తీసుకోవటం వలన ఎంతోకాలంగా జర్నలిస్టులు ఎదురు చూస్తున్న చిరకాల కోరిక త్వరలో నెరవేరబోతోందని కమిటీ హర్షం వ్యక్తం చేసింది.



ఇళ్ల స్థలాల కేటాయింపు సర్క్యూలర్ కాపీని సిక్స్‌మెన్ కమిటీకి అందజేస్తున్న మంత్రి కేటీఆర్

త్వరలోనే సర్క్యులర్‌పై జీవో విడుదల చేయాలని ఈ సందర్భంగా మంత్రి కేటీఆ ర్‌ను సిక్స్‌మెన్ కమిటీ విజ్ఞప్తి చేసింది. వారి విజ్ఞప్తికి మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. సీసీఎస్‌ఏతో మాట్లాడతానని చెప్పారు.

### వినయ్‌భాస్కర్, అరూరికి కృతజ్ఞతలు..

భూమి ఇప్పించేందుకు కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, పెద్దమనసుతో తన నియోజకవర్గ పరిధిలోని స్థలం అందించిన వరంగల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు సిక్స్‌మెన్ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. కలెక్టర్ సిక్తాపట్నాయక్, అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, రెవెన్యూ అధికారులకు, ఇందుకోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్య వాదాలు తెలిపారు. భూకేటాయింపునకు సంబంధించిన విషయంపై అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు స్థలాలు అందించే ఏర్పాట్లపై త్వరలోనే సిక్స్‌మెన్ కమిటీ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తుందని సిక్స్‌మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్ ప్రకటించారు.

## బస్‌స్టేషన్ ఆధునీకరణకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన

**రూ.83 కోట్లతో నూతన బస్‌స్టేషన్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం**



మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న ఆర్టీసీ ఈడీ వినోద్‌కుమార్, ఆర్‌ఎం శ్రీలత

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 6 : హను మకొండ బస్‌స్టేషన్‌ను ఆధునీకరించేందుకు రాష్ట్ర ఐటీ, పురపాలక మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శంకుస్థాపన చేశారు. హనుమకొండ ఆధునిక బస్‌స్టేషన్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రూ.83కోట్లతో నూతన బస్‌స్టేషన్ నిర్మా ణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా బస్‌స్టేషన్ మ్యాప్‌ను మంత్రి పరిశీలించారు. ఆర్టీసీ రీజి నల్ మేనేజర్ జే శ్రీలత నూతన బస్‌స్టేషన్ నిర్మాణం గురించి మంత్రికి వివరించారు. కార్యక్ర మంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే శంక ర్‌నాయక్, కలెక్టర్ సిక్తాపట్నాయక్, మున్సిపల్ కమిషనర్ రిజ్వానాబాషా, ఆర్టీసీ కరంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్‌కుమార్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవరావు, డిపో మేనేజర్లు సురేశ్, ధరమ్‌సింగ్, వెంకటేశ్వర్లు, ఆర్టీసీ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొ న్నారు.

## కేడీసీలో అతిథి అధ్యాపకులకు రేపు ఇంటర్వ్యూలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 6 : హను మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకులను నింపేందుకు ఈనెల 7న ఉద యం 10గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్-2, కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్స్-3, తెలుగు-2, మైక్రోబయో లజీ-2 పోస్టుల చొప్పున ఖాళీలు ఉన్నాయని, యూజీసీ నిబంధనల ప్రకారం పీజీలో 55 శాతం మార్కులు, నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలు కలిగి ఆసక్తిఉన్న అభ్యర్థులు దరఖాస్తుతోపాటు అర్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీ, ఒరిజినల్‌తో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.

## లైబ్రరీలలో స్మార్ట్ లైబ్రరీ సిస్టం

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 6 : హనుమకొండ ప్రాంతీయ లైబ్ర రీల డిజిటలైజేషన్ ప్రాజెక్ట్ గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ ద్వారా చిత్రీకరించ బడింది. అల్వీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ఆధ్వర్యంలో లైబ్రరీల డిజిటలైజేషన్ ప్రాజెక్ట్ పనులు జరుగనున్నాయి. రూ.1.8కోట్లతో ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయ నున్నారు. కార్యక్రమంలో అల్వ డైరెక్టర్ విజయ్‌తలశీల, మేనేజర్ వినీత లాల్, లైబ్రరీ అండ్ ఎడ్యుకేషన్ ఆపరేషన్ హెడ్ అనుపోజు విశ్వనాథ్, ప్రాజెక్ట్ మేనేజర్ కే రాజ్‌కుమార్, టెక్నికల్ ఇంజినీర్ నికేశ్, వీ పవన్‌కుమార్, నరసింహ, ప్రాంతీయ గ్రంథాలయ కార్యదర్శి ఎం అలివేలు పాల్గొన్నారు.

## ఇగ్నో-2023 ప్రవేశాల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 10



సమావేశంలో మాట్లాడుతున్న రాజు, ప్రిన్సిపాల్ అరుణ

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 6 : ఇగ్నో 2023 కి సంబంధించిన ప్రవేశాల చివరి తేదీ ఈనెల 10వ రకు ఉందని, అ భ్యర్థులు నేరుగా ఆన్‌లైన్‌లో ప్రవే శాలు తీసుకోవచ్చని ఇగ్నో హైదరాబాద్ రీజనల్ సెంటర్ అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రాజు బోళ్ల తెలిపారు. అన్ని బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్స్, పీజీ డిప్లొమా, డిప్లొమా ప్రోగ్రాములు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లాల్ బహదూర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ, ఇగ్నో కో-ఆర్డినేటర్ ఎస్‌వీ రమణారెడ్డి చెప్పారు. వివరాలకు www.ignou.ac.in వెబ్‌సైట్ లేదా 98493 81085 నంబ ర్‌లో సంప్రదించాలని కోరారు.

## మంత్రి కేటీఆర్ సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

కాజీపేట, అక్టోబర్ 6 : రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నగరంలోని పలు అభివృద్ధి పనులు ప్రారంభం, శంకుస్థాపనల అనంతరం నగరంలో హయగ్రీ వాచారి మైదానంలో పశ్చిమ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు కాజీపేట పట్టణం మీదుగా గులాబీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. పట్టణంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గబ్బెట శ్రీనివాస్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు సయ్యద్‌సర్వర్, 47, 48, 62, 61వ డివిజన్‌ల పార్టీ అధ్య క్షులు దువ్వ కనుకరాజు, పాలగుడుల శివకుమార్, హరి నాథ్, కోటిలింగంల ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బయలు దేరివెళ్లారు. వాహనాలకు 47, 61వ డివిజన్ కార్పొరేటర్లు సంకు నర్సిం గరావు, ఎలకంటి రాములు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆ ర్‌ల సహకారంతో అభివృద్ధి, పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంతో పశ్చిమ నియోజక వర్గం ముందుందన్నారు. మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొనే బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలడంతో నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీపై ఎంత అభిమానం ఉందో అర్థమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి సీఎం అవడం ఖాయమన్నారు. కార్యక్ర మంలో సంచు కృష్ణ, కాటాపురం రాజు, శిరుమల్ల దశ రథం, తేలు సారంగపాణి, బెదరికోట రంజిత్, శ్రీధర్, ప్రవీ ణ్‌కుమార్‌శర్మ, మర్యాల కృష్ణ, నయిం జుబేర్, సుంచు అశోక్, మైలారం శంకర్, రఘు, కుమ్మరి రాజ్‌కుమార్, బస్వ యాదగిరి, పాము రాజేశ్, ఫర్హాన్, కాంపెల్లి లక్ష్మణ్, రామగిరి రాంచందర్, బొట్టు రాజు, శరత్, కరుణ్ రాజ్‌కు మార్, ఐలయ్య, సాయి, నాయిని విజయ, ఈశ్వరమ్మ, మంజుల, రాజవ్వ, పోచవ్వ తరలివెళ్లిన వారిలో ఉన్నారు.



బాపూజీనగర్‌లో జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సంకు నర్సింగరావు

### 29, 31వ డివిజన్ల నుంచి..

న్యూశాయంపేట/ గిర్మాజీపేట : నగరంలోని హయగ్రీ వాచారి మైదానంలో పశ్చిమ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న సభకు న్యూశా యంపేటలోని 31వ డివిజన్, గిర్మాజీపేటలోని 29వ డివి జన్ ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లారు.